MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association

GHMC hmda TS-bPASS
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు

సోమవారం 29-12-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



## కాంగ్రెస్ కార్యకర్తకు మోతిలాల్ నాయక్ ఆర్థిక సహాయం

**50వేల రూపాయల చెక్కు అందజేత**

**క్రైమ్ మిర్రర్, పాలకీడు :** పాలకీడు మండలం గుండె బోయిన గూడెం గ్రామ పంచాయతీకి చెందిన దళిత సామాజిక వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తకు ఆదివారం పాలకవీడు మండలం మాజీ జడ్పిటిసి మాలవత్ బుజ్జి మోతిలాల్ నాయక్ 50వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గుండె బోయిన గూడెం గ్రామ పంచాయతీ జనరల్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన ముండ్ల నగేష్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం తన గ్రామంలో కష్టపడ్డాడని గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ హయాంలో అనేక రకాలుగా వేధించిన భయపడకుండా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓటమిపాలైన పార్టీ కష్టకాలంలో

మిగతా 2లో

## రైతు భవిష్యత్తును మార్చే సహజ అద్భుతం

- రసాయన రహిత సాగుకు కొత్త సూర్యోదయం: రైతుల ఆశగా 'సూర్యపుత్ర'
- రసాయనాలకు చెక్: పంటలకు ప్రాణం పోస్తున్న సూర్యపుత్ర
- దేశీ గోమూత్రంతో సాగు విప్లవం
- రైతుల్లో ఆదరణ పొందుతున్న సూర్యపుత్ర
- ప్రకృతి స్నేహపూర్వక వ్యవసాయానికి దారి చూపుతున్న సూర్యపుత్ర
- పంటలకు ఆరోగ్యం - రైతుకు భరోసా: సూర్యపుత్ర సహజ ద్రావణం

6లో



# ఇసుక క్వారీలో అక్రమ వసూళ్లు

- పూసుకుపల్లి క్వారీ-2 కేంద్రంగా అక్రమ వసూళ్లు
- లోడింగ్ చార్జీల పేరుతో రూ.2600, అదనంగా మరో రూ.1600
- లోడింగ్ చార్జీల విషయం బయట చెపితే వే-బిల్ ఇవ్వము : క్వారీ యాజమాన్యం
- అధికారుల పర్యవేక్షణ లోపంతో రెచ్చిపోతున్న క్వారీ యాజమాన్యం

10లో

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి**

మహాదేవపూర్ మండలం పూసుకుపల్లి (క్వారీ -2) కేంద్రంగా లోడింగ్ చార్జీల పేరుతో అక్రమ వసూళ్లు చేయడమే కాకుండా, ప్రభుత్వం అనుమతించిన దానికి మించి గోదావరి నది నుంచి ఇసుక తీస్తు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమార్జనతో ఇసుక దోపిడీ చేస్తున్నారు.

**లోడింగ్ చార్జీల పేరుతో భారీ దోపిడీ**

అంతేకాకుండా ఇసుక క్వారీ లో లోడింగ్ చార్జీల పేరుతో కాంట్రాక్టర్లు లారీ డ్రైవర్ల వద్ద రూ. 2600 మరియూ ఇంకా అదనంగా రూ.1600 (జెసిబి, క్వాంట, లేబర్) ఒక్కోలారికి వసూలు చేస్తున్నారు. క్వారీ సంబంధిత నిర్వాహకులు లారీ ఓనర్ లతో జీరో దందా చేసేందుకు బేరాలు కుదుర్చుకుని హైదరాబాద్ కు అక్రమ ఇసుకను తరలిస్తున్నారు. జీరో ఇసుక రవాణనును అడ్డుకునే సంబంధిత శాఖ అధికారుల అండదండలు పొందిన కాంట్రాక్టర్లు గోదావరి ప్రాంతంలో తమ పెత్తనాన్ని చెలాయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

**డబ్బులు ఇస్తేనే లోడింగ్..**

మేం ఇలానే వసూలు చేస్తాం ఎవరికి చెప్పుకుంటారు చెప్పుకో డబ్బులు ఇస్తేనే లోడింగ్ కు లారీకి పర్మిషన్ ఇస్తాం లేదంటే రిటర్న్ పంపిస్తాం అంటూ లారీ డ్రైవర్ల పై హుకుం జారీ చేయడంతో ఎవరికి చెప్పుకోలేక రోజుల తరబడి ఇక్కడ వెయిటింగ్ చేయలేక డబ్బులు ఇయ్యక తప్పడం లేదు. రూల్స్ లేదు అంతా మా ఇష్టం అంటూ ఇసుక క్వారీ యజమానులు బలవంతంగా మా వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారని లారీ డ్రైవర్లు వాపోతున్నారు. లోడింగ్ చార్జీల గురించి మేము చెప్పినట్లు క్వారీ యజమానులకు తెలిస్తే మాకు లోడింగ్ చేయకుండా మమ్ములను

# గుడిబండలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కోదాడ డిసెంబర్ 28 క్రైమ్ మిర్రర్ :** కోదాడ : కోదాడ మండలం గుడిబండ గ్రామంలో ఘనంగా కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ జాతి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు తుమాటి వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఘనమైన చరిత్ర కలిగిన పార్టీ జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి నేటికి 140 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయ డం జరిగింది పండిట్ జవహర్లాల్ నెహ్రూ మహాత్మా గాంధీ సర్దార్ వల్లభాయ్ పటేల్ లాంటి ఎంతో మంది మహాభావులు కలిసి ఏర్పాటు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ బ్రిటిష్ వారిని భారతదేశం నుంచి తరిమిన పార్టీ కాంగ్రెస్ పార్టీ భారతదేశానికి కూడా స్వాతంత్రం తీసుకొచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వారు మాట్లాడారు ఎంతోమంది త్యాగాల ఫలితంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించింది కాంగ్రెస్ పార్టీ మన్మోహన్ సింగ్ గారి నాయకత్వంలో ప్రజలందరికీ ఉపాధి హామీ పథకం ఏర్పాటు చేస్తే అదే బిజెపి పార్టీ ఆ పథకాన్ని నిర్వీర్యం చేసి ప్రజలకు ఆ పని లేకుండా చేయాలని కుట్ర చేస్తుంది. ఈ విషయాన్ని మేధావులు ఆలోచించాలని తెలియజేశారు బిజెపి పార్టీ నుంచి స్వాతంత్ర ఉద్యమ చరిత్రలో వారి కుటుంబం నుంచి ఒక్క కుక్క అయినా చచ్చిపోయిందని నేను అడుగుతున్నాను కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబాలు ఎంతో త్యాగాలు చేసి వాళ్ళ ప్రాణాలను



సైతం కోల్పోయారు ప్రజల మనసులను గెలిచే పార్టీ కాంగ్రెస్ పార్టీ ప్రజా హృదయాలను గౌరవించే పార్టీ కాంగ్రెస్ పార్టీ ఈ సందర్భంగా జండా ఆవిష్కరణ చేసి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఏర్ల సీతారామ రెడ్డి గారు గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య గారు గ్రామ శాఖ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ గారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇర్లనరసింహారెడ్డి గారు సోమపొంగు శ్రీను ప్రేమ్చంద్ కుక్కడపు సైదులు కందికొండ నరసయ్య సీఎం శీను మాదాసి నాగరాజు సురవరపు వంశీ ఇరుమళ్ళ రవి పులి పున్నయ్య మాదాసు శీను ఖమ్మం ఉపేందర్ సుతారి జానీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది

# ఘనంగా ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు హుస్సేన్**

**కోదాడ డిసెంబర్ 28 ( క్రైమ్ మిర్రర్):** కోదాడ: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కుటుంబ భరోసా పథకంతో మూడున్నర కోట్ల రూపాయలతో ఆపదలో ఉన్న ఫోటోగ్రాఫర్ల కుటుంబాలకు అండగా నిలిచామని తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ అధ్యక్షులు షేక్ హుస్సేన్ తెలిపారు. ఆదివారం కోదాడ పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ది కోదాడ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవంలో వారు పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన తెలంగాణ రాష్ట్రంలో ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. అందరం ఐక్యంగా ఉంటేనే ఏదైనా సాధించుకోగలమని తెలిపారు. వేగంగా మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ఫోటోగ్రాఫర్లు క్రియేటివిటీ స్కిల్స్ ను పెంచుకొని వృత్తిలో రాణించాలన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావులు మాట్లాడుతూ కోదాడలో ఫోటోగ్రాఫర్ల భవన నిర్మాణానికి మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ప్రభుత్వపరంగా



ఫోటోగ్రాఫర్లకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులు వనపర్తి వర్మ, ప్రధాన కార్యదర్శి కరీశ స్వామి, కోశాధికారి నక్క సురేష్ బాబు తదితర కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కమిటీ సభ్యులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కూకుట్ల లాలు,గౌరవ అధ్యక్షులు బొమ్మల వెంకన్న, జూలూరు బసవయ్య, జెమిని నరేష్, పిల్లుట్ల వెంకట్, కలర్ ల్యాబ్ వాసు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి మాలదారులకు అన్న ప్రసాద వితరణ

**చౌటుప్పల్.డిసెంబర్ 28. క్రైమ్ మిర్రర్:** నలభై ఒక్క రోజులపాటు నియమ నిష్ఠలతో అయ్యప్ప స్వామి దీక్ష చేస్తున్న అయ్యప్పలకు అన్న ప్రసాద వితరణ చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామని తాజా మాజీ కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్ లు అన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయంలో ఆదివారం అయ్యప్ప స్వామికి వారు ప్రత్యేక పూజలను నిర్వహించి అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని తాజా మాజీ కౌన్సిలర్ తాడూరు పరమేష్-శిరీషలు కూతురు కృతిక, కుమారుడు మృదుల్ విరాట్ లతో కలిసి అయ్యప్ప స్వామి



మాలదారులకు, భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అయ్యప్ప స్వాములు నియమ నిష్ఠలతో స్వామి దీక్ష చేయడం అనేది చాలా అదృష్టమని అన్నారు. ఆ అయ్యప్పపై భక్తితో, ధ్యానంతో ముందుకు వెళ్తేనే దీక్ష విజయవంతమై స్వామి కృపకు పాత్రులు అవుతారన్నారు.ప్రజలు మంచి మార్గంలో నడుస్తూ స్వామి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామిని కోరుకున్నట్లు వారు తెలిపారు. అనంతరం అయ్యప్ప స్వామి కమిటీ సభ్యులు అన్నదాతలను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాడూరి రామచంద్రం యాదమ్మ దంపతులు, తాడూరి వెంకటేశం అర్చన దంపతులు, రాహుల్, అనిరుద్, దేవాలయ వ్యవస్థాపకలు గురుస్వాములు బొబ్బిళ్ల మురళి, తూర్పాటి శంకర్, దేవాలయ ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు, అంతటి రాము,గౌడ్,సుక్క సుదర్శన్,పెద్దగోని రమేష్ గౌడ్,కుంటల శశికాంత్, బాలగోని మల్లేశం గౌడ్, బాలగొని రాము గౌడ్, బాలగోని లక్ష్మణ్ గౌడ్, పాశం కృష్ణ,పల్సం రాజేష్ గౌడ్, బొడ్డు రాజేందర్ రెడ్డి,పెంబర్ల గణేష్,జిట్ట శివకృష్ణ,మాదాని సంపత్ కుమార్, తెజేశ్వర్, ఇమ్మడి ఈశ్వర్, సింగిరికొండ మనీష్, మంద విజయ్ రెడ్డి,కళ్లెం కృష్ణ,జోగేరందర్,నారెందర్ నాయక్,కళ్లెం తీరమలేష్ తదితరులు పాల్గొన్నారు.



# గిన్నిస్ రికార్డు సాధించిన నాట్యగురు తిరుపతి స్వామి బృందం

**కోదాడ డిసెంబర్ 28 క్రైమ్ మిర్రర్:** కోదాడ, డిసెంబర్ 28: శ్రీ తన్వి నటరాజ్ నృత్య పాఠశాల నిర్వాహకుడు నాట్యగురు తిరుపతి స్వామి తన పది మంది విద్యార్థులు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో తమ పేర్లను నమోదు చేసుకున్నారని తెలిపారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు ఈ రికార్డును సాధించారు. రికార్డులు సాధించిన విద్యార్థులు కుసుమ, హరిత, ఆధ్య, రక్షిత, అన్షి, మేఘన, తన్వి,దర్శిక, ద్యుతి, ఉద్వితదపిల్లలతో పాటు, తల్లిదండ్రులు తమ పిల్లలు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించడం గొప్ప విషయమని ఇది కోదాడ పట్టణానికి ఎంతో గర్వకారణమని అన్నారు. పిల్లలకు నృత్యంలో ఇంత అద్భుతంగా శిక్షణ ఇచ్చినందుకు నాట్యగురువు తిరుపతి స్వామికి వారు తమ కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ కార్యకర్తకు మోతిలాల్ నాయక్ ఆర్థిక సహాయం

నిలబడ్డాడని గుర్తు చేశారు .గత ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ చెక్కును కూడా రానివ్వకుండా అప్పటి నాయకులు అడ్డుపడ్డారని అన్నారు.అనేక రకాలుగా బిఆర్ఎస్ నాయకులు వేధించిన కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేశాడని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటుందని భరోసాని ఇచ్చారు. ఓడిన గెలిచిన. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహాయ సహకారాలు ఉండేలా చూస్తామని పార్టీ కార్యకర్తలకు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో దాసరి బ్రహనాయుడు,మంత్రిపల్లి గోపాలకృష్ణ ,జానపటి చెంచయ్య,గోపి,వెంకటేష్,శ్రీకాంత్, అశోక్, దాసరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ రవాణా లో వేగం పెంచండి

**పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్**

**చండూరు, క్రైమ్ మిర్రర్:** చౌక దుకాణాల కు చేరాల్సిన రేషన్ ను సకాలం లో రవాణా చేయాలని,తదనుగుణంగా వేగ వంతం గా చేరాలని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్ స్పష్టం చేశారు.ఆదివారం నాడు ఆయన చండూరు లో మాట్లాడుతూ..పౌర సరఫరాల సంస్థ గిడ్డంగి నుంచి ఆయా చౌక దుకాణాల కు జనవరి 1 లోపే రేషన్ చేరేలా తగు చర్యలు తీసుకోవాలని గిడ్డంగి భాద్యులకు సూచించారు.ఒక వేళ ఎవరైనా రేషన్ డీలర్ స్టాక్ పంపినపుడు,అట్టి సరకు దిగుమతి చేసుకోవడం లో ఏదైనా సాకులు చెప్తే క్రమ శిక్షణ చర్యలు తీసుకోవడం ఖాయం అని రఘునందన్ హెచ్చరించారు



# నూతన సంవత్సర వేడుకలు సురక్షితంగా జరుపుకోవాలి

- హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవు...
- కొత్త సంవత్సరం వేడుకలపై పోలీసు వారి సూచనలు తప్పకుండా పాటించాలి...
- చౌటుప్పల్ సీఐ జి.మన్మధ కుమార్



**చౌటుప్పల్,డిసెంబర్ 28. క్రైమ్ మిర్రర్ :** 2026 నూతన సంవత్సర వేడుకల పేరుతో రోడ్లపై హంగామా సృష్టిస్తూ, అతిగా హద్దు మీరి ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని చౌటుప్పల్ సీఐ జి.మన్మధ కుమార్ హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కొత్త సంవత్సరాన్ని స్వాగతించడం ఓ వేడుకగా ఉండాలని, వేధింపులకు హింసకు కారణం కారాదని తెలిపారు. శాంతి భద్రతలు కాపాడడంలో రాజీ ఉండదన్నారు. మత్తులో రోడ్లపై వేగంగా, ఇష్టారాజ్యాంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారకులు కాకూడదన్నారు. పోలీసులు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా అప్రమత్తమై పక్కా కార్యాచరణతో రంగంలోనికి దిగుతున్నారని తెలిపారు . నూతన సంవత్సర వేడుకలపై ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఏవరైన అతిక్రమించినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ మన్మధ కుమార్ హెచ్చరించారు. ఎక్కడకూడా పోలీస్ అనుమతి లేకుండా న్యూ ఇయర్ కార్యక్రమములు నిర్వహించరాదన్నారు. ఫామ్ హౌస్, క్లబ్స్,గేటెడ్ కమ్యూనిటీలలో అనుమతిలేకుండా నూతన సంవత్సర కార్యక్రమాలు నిర్వహించరాదని తెలిపారు. పరిమితి మించి డీజే సౌండ్ వాడరాదని,ప్రజలను భయాందోలనకు, ఇబ్బందులకు గురి అయ్యే విధంగా క్రాకర్స్, ఆర్.కె స్ట్రా సౌండ్ సిస్టమ్ లేదా అత్యధిక మొతాదులో గల సౌండ్ సిస్టమ్ డి.జె వంటి ఏర్పాట్లు నిషేధించడం జరిగిందన్నారు. ఎందుకంటే కొన్ని ప్రదేశాలలో వృద్ధులు లేదా అనారోగ్యంతో బాధపడుతున్నవారికి, గుండె జబ్బులు ఉన్నవారి ప్రాణాలకు వాటి ముప్పువాటిల్లే అవకాశం ఉందన్నారు.

**ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి పాటించాలి...**

పోలీస్ స్టేషన్ పరిధిలలో నూతన సంవత్సర వేడుకలను ఎక్కువ నిర్వహించే అవకాశం ఉంటుందని కావున ఈ వేడుకల సందర్భంగా ప్రతీ వాహనాదారుడు తూ.చ తప్పకుండా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించేలా జాతీయ రహదారులపై, ప్రధాన కూడలిల వద్ద పోలీసు సిబ్బంది చర్యలు తీసుకోనున్నారని తెలిపారు. ట్రాఫిక్ నియమాలు,నిబంధనలు అమలు తీరును మరింత పటిష్టంగా అమలు పరుస్తున్నట్లు తెలిపారు . ప్రధాన జంక్షన్లలో డ్రంకన్ డ్రైవ్, రోడ్లపై పోలీస్ గస్తీ నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలలో సాయంత్రం 6 గంటల నుండి ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు,డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేపట్టనున్నట్లు సీఐ తెలిపారు.పోలీస్ నిబంధనలు ఎవ్వరయిన అతిక్రమించిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలుపుతూ పలు సూచనలు చేశారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగడం నిషేధం, మైనర్లు, యువకులకు బైకులు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని కావున తల్లి దండ్రులు మైనర్ యువకులకు బైకులు ఇవ్వవద్దని కోరారు.పట్టుబడితే మైనరుపై, వాహనం యాజమానిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ట్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలను శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వాహనాలు సీజ్ చేస్తామన్నారు. అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయి కావున నెమ్మదిగా నడపాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు . గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తూ తిరగడం, వాహనాలతో ర్యాలీగా వెళ్లడం లాంటివి చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రతి ఒక్కరూ పోలీస్ నిబంధనలను తప్పకుండా పాటిస్తూ సంబంధిత పోలీస్ వారికి సహకరించలని సిఐ మన్మధ కుమార్ కోరారు.

# ప్రజలు అప్పగించిన బాధ్యతలను ప్రజా ప్రతినిధులుగా నిబద్ధతతో సేవలందించాలి - భువనగిరి జిల్లా అధ్యక్షులు జూపల్లి నాగేష్

- తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి
- కార్యక్రమ నిర్వాహకులు జూపల్లి నర్సిములు
- సర్పంచ్, ఉపసర్పంచ్,వార్డు మెంబర్లను సన్మానించిన రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక



**భువనగిరి, డిసెంబర్ 28(క్రైమ్ మిర్రర్):** ప్రజలు నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను ప్రజా ప్రతినిధులు నిబద్ధతతో సేవలందించాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు జూపల్లి నాగేష్ సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎన్నికైన రజక సంఘం నాయకులను ఆదివారం చీకటి మామిడి గ్రామంలో సన్మాన కార్యక్రమం జూపల్లి నర్సింహులు ఆర్గనైజింగ్ చేయగా గ్రామ అధ్యక్షులు జూపల్లి జంగయ్య, గ్రామ పెద్దమనిషి జూపల్లి మల్లయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా గ్రామ సర్పంచ్ తిరుమని నాగరాజు గౌడ్ ,ముఖ్య అతిథులుగా ఏబిడియంఎస్ జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ రాజా సర్,రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక,జిల్లా అధ్యక్షులు జూపల్లి నాగేష్ , మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శాగంటి వెంకటేష్, యూత్ అధ్యక్షులు పొలాస సాయి కుమార్ హాజరై నూతన ప్రజా ప్రతినిధులను ఘనంగా సన్మానించి అభినందించారు. అ వర్డురు సర్పంచ్ గా గట్టికొప్పుల సరిత మచ్చేంధర్ వార్డు మెంబర్లు గట్టికొప్పుల మేఘన మహేందర్, గట్టికొప్పుల యాదలక్ష్మి మచ్చేంధర్, గట్టికొప్పుల దివ్య శ్రీరాం కో- ఆప్షన్ మెంబర్, బస్వపూరం గ్రామ వార్డు మెంబర్ ముదిగొండ హేమలత జమ్మయ్య లను ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైన వాయిల్లపల్లి గ్రామ సర్పంచ్ గా సరళ - చంద్రయ్య , చీకటి మామిడి గ్రామ ఉపసర్పంచ్ గా జూపల్లి భూమయ్య , వార్డు మెంబర్లుగా జూపల్లి సాయి కుమార్ , బొడ్డుపల్లి స్వామి, జూపల్లి లావణ్య,రాచమల్ల అనుష,తుంకుంట స్వప్న,వరిగంటి సత్యయ్య, జూపల్లి లత,కోలిపాక నర్సింగరావు కొడపాక నర్సిములు ముదిగొండ నరేష్ ఎన్నికైన వారికి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గాండ్ల అశోక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గాండ్ల బాల్ రాజ్,జిల్లా ఉపాధ్యక్షులు మరిపల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బొల్లారం జహంగీర్, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబటి ఆంజనేయులు, జూపల్లి నర్సిములు,జిల్లా నాయకులు గొలనుకొండ పాండు, బొమ్మలరామారం శ్రీకాంత్,జూపల్లి సాయి కుమార్ ,మాజీ వార్డు మెంబర్ జూపల్లి చంద్రమౌళి, జూపల్లి బాబు వివిధ గ్రామాల రజక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందజేత

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెల్వర్తి గ్రామానికి చెందిన గుండు కృష్ణ అనారోగ్యంతో మరణించారు,చాలా నిరుపేద కుటుంబం, సమాచారం తెలిసిన వెంటనే ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి 5000/ ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వెల్వర్తి గ్రామ పెద్దలు, యువకులు,ఏ జే ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేట బిఆర్ఎస్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా పల్లె సంతోష్ గౌడ్



**రాజాపేట,డిసెంబర్ 28(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలంలోని చిల్మెడి ఫంక్షన్ హాల్ లో నూతనంగా గెలిచిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచులకు మండల పార్టీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ సర్పంచ్ ఫోరంల అధ్యక్షునిగా రఘునాథపురం గ్రామ సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజాపేట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మహిళా అధ్యక్షురాలు ఎద్ల బాలలక్ష్మి,మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్,సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, ఎర్ర గోకుల జశ్వంత్, నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఇంద్ల అనూష సుమన్, సంపత్ కుమార్, బొడ్డు భాస్కర్,ఠాకూర్ లావణ్య ,ధర్మేందర్ సింగ్ ఇంద్ల రాజయ్య, పయ్యావుల ఎల్లయ్య, జిన్నపల్లి బాలరాజు రెడ్డి, కొండ ప్రమీల పాండరి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భవ దినోత్సవంలో పాల్గొన్న

- మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకులు రహీం షరీఫ్



**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 28(క్రైమ్ మిర్రర్):** గాంధీభవన్ లో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా మహాత్మా గాంధి జవహర్లాల్ నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పిం చిన తెలంగాణ రాష్ట్ర మహిళా కాం గ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మలా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకులు రహీం షరీఫ్



## కోతులు కుక్కల బెడద నుంచి గ్రామానికి త్వరలో విముక్తి

**సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి**

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 28(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కోతులు, కుక్కల బెడద విపరీతంగా ఉండడంతో సర్పంచిగా గెలిచిన తర్వాత గ్రామంలో కోతులు, కుక్కలు లేకుండా చేస్తా అన్న మాట నిలబెట్టుకుంటున్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి. ఆదివారం కోతులు పట్టేవారిని పిలిపించి మాట్లాడారు వారు రెండు మూడు రోజుల్లో వచ్చి కోతులు కుక్కలు పట్టే కార్యక్రమం చేపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, మాజీ ఎంపీటీసీ బచ్చన గోని గాలయ్య, వార్డు సభ్యులు మందు గుల బాలకృష్ణ, పందుల యాదగిరి, సూరపెల్లి వెంకటేష్, మహమ్మద్ అలీమా యూసుఫ్, చిలువేరు రమాదేవి శంకర్, పట్నం బాలకృష్ణ గౌడ్, సింగపంగా ప్రశాంతి రమేష్, సింగం బిక్షపతి నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడాని తీవ్రంగా ఖండిస్తున్నాం

**డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ**

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 28(క్రైమ్ మిర్రర్):** ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి గాంధీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ ఆదివారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసించడం జరిగింది. ఎన్నో ఉద్యమాల ఫలితంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న కొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నీరుగా గార్చటం తో పాటు అమలు బాధ్యతలు నుంచి తప్పించుకునేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రపూరితముగా జాతిపితమహాత్మా గాంధీ పేరును తొలగించడాని తీవ్రంగా ఖండిస్తున్నా ము. పేదలకు గ్రామీణ ప్రాంతాల కూలీలకు ఎంతో భరోసాగా ఉన్న ఈ పథకాన్ని రద్దు చేయడం పేదల కూలీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా బిజెపి ప్రభుత్వం చేయటం విరమించుకోవాలని కోరనైనది. పేదలకు బడుగు బలహీన వర్గాలకు అండగా ఉన్న జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించటం వెంటనే విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడమైనది. బడుగు బలహీన వర్గాలు కూలీలు నిరుపేదలను పొట్ట కొట్టడం కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని ఈ సందర్భంగా రాస్తారోకోను ఉద్దేశించి డిసిసి ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయల డిసిసి కార్యదర్శి నోముల మాధవరెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి, మండల కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ దోనూర్ జైపాల్ రెడ్డి మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు



ఎండి నయీమ్ షరీఫ్,సీనియర్ నాయకులు జక్కడి బాల్ రెడ్డి,స్థానిక ,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,పుట్టపాక మాజీ సర్పంచ్ సామల భాస్కర్ బీసీ సెల్ మండల అధ్యక్షులు రతుపల్లి యాదయ్య, ఐఎన్టియుసి మండల అధ్యక్షులు రాచకొండ లింగస్వామి కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాచకొండ రమేష్ బాబు,గుదే మల్లేష్ యాదవ్,మండలయూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సిలువేరు శంకర్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, కొండ నవీన్ గౌడ్ 1వా వార్డ్ మెంబర్లు బలుగూరి శివకుమార్,4వ వార్డ్ మెంబర్ సురపల్లి వెంకటేశం, మాజీ వార్డ్ మెంబర్ బోమ్మరబోయిన రవికుమార్ చెరుకుపల్లి భాస్కర్,రాస మల్ల వీరస్వామి,ఏపూరి గోపాల్,బోయినీ శంకరయ్య కొత్తగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు రాచకొండ జంగయ్య,కాంగ్రెస్ నాయకులు పాల కుర్ల స్వామి గౌడ్ , మారగొని శంకర్ గౌడ్ గుని గంటి రాజు గౌడ్,కడారి యశ్వంత్ యాదవ్ గొల్లూరి బిక్షంసాగర్, అయితగోని వెంకన్న గౌడ్, రేవనపల్లి బిక్షపతి,పెద్దగోని రాజు చిలువేరు నరసింహ. వాంకుడోత్ శీననాయక్ ముందుగుల గంగయ్య మందు గుల శ్రీనివాసులు. ఈసం శివకుమార్. రిపోర్టర్ సింగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ 'ఖాకీ' రాజ్యం

- **డిప్యూటీ సీఎం అండతో బరితెగించిన గూండాలు!**
- **ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న అధికార పార్టీ వేధింపులు!**
- **మధిరలో ఎమర్జెన్సీని మించిన అరాచకం..బాధితులపైనే అటెంప్ట్ మర్డర్ కేసులా? - మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు.**
- **దాడులు, దౌర్జన్యాలతో పాలన సాగిస్తారా? ప్రజలు ఎన్నుకున్న సర్పంచ్‌లను గౌరవించాల్సిందే!- మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య.**

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్):** ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికార బలంతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందని, మధిర నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అండ చూసుకుని కాంగ్రెస్ గూండాలు బిఆర్ఎస్ కార్యకర్తలపై రక్తపాతం సృష్టిస్తున్నారని సీనియర్ మాజీ ఎమ్మెల్యే సండ్ర వీరయ్య వీరయ్య, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మండిపడ్డారు. జిల్లాలో జరుగుతున్న దాడులు, పోలీసుల పక్షపాత వైఖరిపై వారు ఆదివారం ఖమ్మం లోని తెలంగాణ భవన్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలో అరాచకాల పర్వం కొనసాగుతోందని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పోలీసుల తీరుపై ధ్వజమెత్తారు. ప్రధానంగా రామకృష్ణాపురంలో బిఆర్ఎస్ కార్యకర్త పై దాడి చేసి కాలు విరగొట్టి, ఇదే గర్వంతో బిఆర్ఎస్ దిమ్మె కు కాంగ్రెస్ రంగులు వేస్తుందని పోలీసులకు దరఖాస్తు ఇచ్చినా కేసు లేదు కానీ, ఇదే మండలం కోడుమూరు గ్రామం బాధితులైన బిఆర్ఎస్ కార్యకర్తలపైనే తెల్లవారుజామున ఇళ్లలోకి చొరబడి అక్రమ కేసులు పెట్టడం ఏ రకమైన ప్రజాస్వామ్యానికి నిదర్శనమని వారు ప్రశ్నించారు. బిఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తూ తలలు పగలగొట్టిన కాంగ్రెస్ శ్రేణులు. ముఖ్యంగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అండ చూసుకొని ఇలాంటి భౌతిక దాడులకు పాల్పడుతున్నారని వారు విమర్శించారు. బోనకల్ మండలం ఆళ్లపాడులో గెలిచిన సంతోషంలో ర్యాలీ చేస్తుంటే, కుంకుమ పడిందనే నెపంతో కాంగ్రెస్ గూండాలు బిఆర్ఎస్ కార్యకర్తల తలలు పగలగొట్టారని వారు తీవ్రంగా మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకుల ఒత్తిడితో పోలీసులు దరఖాస్తుల తేదీలను మార్చి మరీ బిఆర్ఎస్ కార్యకర్తలపై అటెంప్ట్ మర్డర్ కేసులు నమోదు చేస్తున్నారని ధ్వజమెత్తారు. వైరాలో కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని విమర్శించారు. ముఖ్యంగా వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ దౌర్జన్యం పెచ్చు మీరుతోందన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగానే ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఓటర్లను ప్రలోభపెట్టారని, తిగలబంజరలో గెలిచిన సర్పంచ్ మర్యాదపూర్వకంగా కలిస్తే బలవంతంగా కండువా కప్పి దౌర్జన్యం చేశారని విమర్శించారు. సర్పంచ్‌లను గౌరవించాల్సింది పోయి, బెదిరింపులకు గురిచేయడం సిగ్గుచేటన్నారు. ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాథపాలెం మండలంలో ఎన్నికల అనంతరం జింకలగూడెంలో బిఆర్ఎస్ కార్యకర్తలను టార్గెట్ చేసి కాంగ్రెస్ శ్రేణులు దాడులకు తెగబడ్డాయని, వీటన్నిటి వెనుక అధికార పార్టీ పెద్దల హస్తం ఉందని ఆరోపించారు. పోలీసు వ్యవస్థ నిష్పక్షపాతంగా ఉండాలి కానీ, కాంగ్రెస్ నాయకుల తాబేదార్లుగా వ్యవహరించడం మానుకోవాలని, బిఆర్ఎస్ కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలు గురించి వారు మాట్లాడుతూ, సాగులో ఉన్న నిజమైన రైతులను ఇబ్బంది పెట్టకుండా, యూరియా కొరతను తీర్చడంపై ప్రభుత్వం



దృష్టి పెట్టాలని సూచించారు. ఇకనైనా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ అరాచకాలకు పాల్పడితే ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క బెదిరింపులకు మధిర ప్రజలు భయపడరని, అధికారం శాశ్వతం కాదు, ప్రజల పక్షాన బిఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుంది" అని వారు స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో ఖమ్మం నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, ముదిగొండ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, వైరా నియోజకవర్గం నాయకులు ముత్యాల వెంకటాప్పరావు, పోట్ల శ్రీనివాస రావు, మధిర మండల రైతు నాయకులు చావా వేణుబాబు, చింతకాని మండల రైతు నాయకులు మంకెన రమేష్, మాజీ ఎంపీపీ గురజాల హనుమంతరావు, చింతకాని మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, మాజీ సర్పంచ్ కన్నెబోయిన కుటుంబరావు, ముదిగొండ ఎస్సీ సెల్ అధ్యక్షులు పాము సిల్వరాజు, బోనకల్ బిఆర్ఎస్ నాయకులు వడ్డే నరేష్, మధిర నియోజకవర్గ యువజన అధ్యక్షులు కోన నరేందర్ రెడ్డి, పిన్నెల్లి శ్రీనివాస్, కొదమూరు బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొగ్గవరపు రాంబాబు, ఉద్యమకారులు గుండ్లపల్లి శేషగిరి రావు, నాయకులు చిట్టి మోతు రాంబాబు, మహమ్మద్ రఫీ, నెమలి కిషోర్, తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## నేలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** నేలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు గారు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్ గారు, నెల్లూరు భద్రయ్య గారు,మహిళా నాయకురాలు శ్రీలత పసుపులేటి గార్లు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ తెలంగాణ ఇచ్చిన పార్టీ ప్రజా పాలనతో ముందుకు నడిపిస్తున్నా పార్టీ ప్రజా ప్రభుత్వం నేడు తెలంగాణ రాష్ట్ర అగ్రస్థానంలో నిలిపాలని మాట్లాడారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులకు,నాయకులు మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న మాజీ సర్పంచి వంగవీటి నాగేశ్వరరావు మాజీ సర్పంచ్ రాయపూడి నవీన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జెర్రిపోతుల సత్యనారాయణ మండల్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గుడి బోయిన వెంకటేశ్వర్లు మాజీ ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు కనమర్లపూడి రమేష్ వాకా శ్రీనాథ్ కూరాకుల నాగేశ్వరరావు, కొమ్మూరి నరేష్,కాసాని లింగయ్య చిట్టం శెట్టి రాంబాబు సుభాను కుసుమ జనార్ధన్ మొరం మల్లయ్య కైలాస పు వెంకటేశ్వర్లు కైలాసపు వెంకటేష్ మేకపోతుల సురేష్ మక్తాల రామకృష్ణ %జుఇ వీూజ%, కడియాల నరేష్ మన్నె నరేష్ కైలాసపు, వంగవీటి రవి,మాధవి సైదులు రాముడు,గుండె పొంగు శ్రీను కృష్ణ మరియు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామానికి తోటపల్లి బాలమణి ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్సి, ఎస్టీ మానిటరింగ్ అండ్ విజిలెన్స్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు ఆదివారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతురాలు భర్త వెంకటయ్యకు రూ. 3వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతురాలి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజేశ్వరి రవి గౌడ్, ఉప సర్పంచ్ ఎముక రవి, వార్డు సభ్యులు గుమ్మకొండ నాగమణి మహేంద్రం, డొక్కా చెన్నమ్మ జంగయ్య,హనుమాన్ దేవాలయ వైస్ చైర్మన్ శ్యామ్ సుందర్ రెడ్డి ఇందిరమ్మ కమిటీ మెంబర్ నాప మల్లయ్య,మాజీ కొ ఆప్షన్ మెంబర్ గుమ్మకొండ బాల్ జంగయ్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎముక శ్రీహరి నాయకులు గుమ్మకొండ భీమా భూపాల్, చిక్కొండ మల్లయ్య, చిక్కొండ బీరయ్య, పట్టపర్ల సత్యనారాయణ గౌడ్,చిక్కొండ శ్రీశైలం, ముష్టి శ్రీను, గుమ్మకొండ సాయన్న,కుమ్మరి బాల కృష్ణ, కుమ్మరి శ్రీరాములు, ముక్తాల బాల్ జంగయ, దార పాండు,డొక్కా బాలస్వామి, గుమ్మకొండ ప్రభాకర్, మొక్తాల చిన్న యాదయ్య, తాడేం లింగం, డొక్కా బాలరాజ్, దార జంగయ్య, పెరుమాళ్ళ జంగయ్య, తోటపల్లి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## కమాన్‌పూర్‌లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడుసయ్యద్ అన్వర్ ఆధ్వర్యంలోఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరు తొలగింపుపై కాంగ్రెస్ నిరసన**



**పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ డిసెంబర్ 28: న్యూస్:** కమాన్‌పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఆదివారం ఉదయం ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్.ఎస్. అన్వర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపిస్తూ, కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కమాన్‌పూర్ మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి తమ అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్,ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు,ఎక్స్ ఎంపీపీ కోలేటి మారుతి,మాజీ పీఏసీఎస్ చైర్మన్లు ఇనగంటి భాస్కరరావు, ఉప సర్పంచ్. రఫీక్. వార్డ్ మెంబర్లు మెరుగు కుమార్. పంజా సాయిరాం.సుతారి రాజేందర్,మాజీ కో-ఆప్షన్ సభ్యులు ముస్తక్,రఫిక్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రెబల్ రాజు,అంబిరు శ్రీను,వెంగలి తిరుపతి,పిల్లి రాజు,మల్యాల మహేష్,యూసఫ్ లల్లు, జంగంపల్లి చిన్న శీను. జంగాపెల్లి ఎల్లయ్యమెడగొని విజయ్,మాదాసు విజయ్‌తో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేంద్రియం సరే! ప్రోత్సాహం ఏది?

**నినాదాల హోరులో నిర్లక్ష్యానికి గురి అవుతున్న సేంద్రియ రైతు**

**అనంతపురం, డిసెంబర్ 28(క్రైమ్ మిర్రర్):** "నేలతల్లిని కాపాడుదాం విషరహిత ఆహారాన్ని అందిద్దాం" - నేడు ఏ ప్రభుత్వ వేదికలు చూసినా ఇవే నినాదాలు. ప్రకృతి పరిరక్షణ, ప్రజారోగ్యం దృష్ట్యా సేంద్రియ వ్యవసాయ ఆవశ్యకతపై ఎవరికీ సందేహం లేదు. కానీ, ఈ గొప్ప ఆశయాల వెనుక ఉన్న రైతు జీవిత వాస్తవం మాత్రం పాలకులకు కనబడటం లేదు. సేంద్రియ సాగు ఒక ఉద్యమంగా ఎదగాల్సిన చోట, రైతుకు అది ఒక ఆర్థిక భారంగా మారుతోంది..



### గణాంకాల సాక్షిగా.. వివక్ష



కేంద్ర ప్రభుత్వం 2024-25 బడ్జెట్‌లో రసాయన ఎరువుల సబ్సిడీ కోసం సుమారు ?1.64 లక్షల కోట్లు కేటాయించింది. అంటే దేశ వ్యవసాయ విధానం నేటికీ రసాయన సాగు చుట్టూనే తిరుగుతోందని ఈ అంకెలు చెబుతున్నాయి. మరి సేంద్రియ రైతుకు అందుతున్న ప్రోత్సాహం ఎంత? ప్రత్యక్ష నగదు బదిలీ లేదు, దిగుబడి లోటుకు పరిహారం లేదు, మార్కెట్ గ్యారంటీ అంతకంటే లేదు.

### జాతీయ వ్యవసాయ పరిశోధనా మండలి

అధ్యయనాల ప్రకారం, రసాయన సాగు నుండి సేంద్రియ సాగుకు మారిన తొలి 2-3 ఏళ్లలో దిగుబడి 20 నుండి 30 శాతం వరకు తగ్గుతుంది. ఈ 'మార్పు కాలం లో రైతు ఆదాయం పడిపోతుంది. ఈ నష్టాన్ని భర్తీ చేసే 'గ్రీన్ కాంపెన్సేషన్' విధానం మన దేశంలో లేకపోవడం దురదృష్టకరం. ఫలితంగా, రసాయన సాగు చేస్తే 'సబ్సిడీ'.. ప్రకృతి సాగు చేస్తే 'ఉపన్యాసాలు' అన్నట్లుగా తయారైంది నేటి పరిస్థితి..

### శ్రమ ఎక్కువ.. ఆదాయం తక్కువ

వ్యవసాయ విశ్వవిద్యాలయాల క్షేత్ర అధ్యయనాల ప్రకారం, సేంద్రియ,ప్రకృతి వ్యవసాయంలో కలుపు నియంత్రణ, కషాయాలు, జీవామృతం తయారీ వంటి పనుల వల్ల కూలీల ఖర్చు 30 నుండి 40 శాతం పెరుగుతుంది. కానీ మార్కెట్‌లో మాత్రం విషపూరిత పంటకు, విషరహిత పంటకు ఒకే ధర పలుకుతోంది. నగరాల్లో వినియోగదారులు 'ఆర్గానిక్' పేరుతో 20 నుండి 40 శాతం అదనపు ధర చెల్లిస్తున్నా, ఆ లాభం దళారులకో, బ్రాండ్లకో చేరుతుందే తప్ప పండించిన రైతుకు అందడం లేదు. మరోవైపు, 'సర్టిఫికేషన్' ప్రక్రియ సామాన్య రైతుకు ఒక పీడకలలా మారింది. థర్డ్ పార్టీ సర్టిఫికేషన్ కోసం ఏటా ?10,000 నుండి ?20,000 వరకు ఖర్చు చేయాల్సి రావడం, క్లిష్టమైన పని చిన్న రైతులకు భారంగా పరిణమించాయి. దీంతో స్వచ్ఛమైన పంట పండించినా, సర్టిఫికేట్ లేక సాధారణ ధరకే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

### కావాల్సింది 'భరోసా'.. 'ప్రచారం' కాదు!

ప్రభుత్వాలు కేవలం శిక్షణలు, సదస్సులపై కోట్లు ఖర్చు చేస్తే సరిపోదు. క్షేత్రస్థాయిలో రైతుకు ఆర్థిక భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలి:

**హరిత సబ్సిడీ:** రసాయన ఎరువుల సబ్సిడీలో కొంత భాగాన్ని మళ్లించి, సేంద్రియ రైతులకు ఎకరాకు నేరుగా నగదు ప్రోత్సాహం అందించాలి. ప్రభుత్వ కొనుగోళ్లు: మధ్యాహ్న భోజన పథకం, అంగన్‌వాడీలు, ప్రభుత్వ హాస్టళ్లలో కనీసం 25% సేంద్రియ ఉత్పత్తులను వాడటం తప్పనిసరి చేయాలి. ఇది రైతుకు స్థిరమైన మార్కెట్‌ను ఇస్తుంది.

**ప్రత్యేక మార్కెట్ హబ్‌లు :** ప్రతి జిల్లా కేంద్రంలో రైతు-వినియోగదారుల మధ్య నేరుగా అమ్మకం జరిగేలా ప్రత్యేక సేంద్రియ మార్కెట్లను ఏర్పాటు చేయాలి.

**పీజీస్ సర్టిఫికేషన్ బలోపేతం:** ఖరీదైన ప్రైవేట్ సర్టిఫికేషన్‌కు బదులుగా, రైతు సంఘాల ఆధారిత 'పార్టిసిపేటరీ గ్యారెంటీ సిస్టమ్' (పీజీస్)ను ప్రభుత్వమే ఉచితంగా నిర్వహించాలి. సేంద్రియ వ్యవసాయం అనేది కేవలం రైతు త్యాగాల మీద నడిచే ప్రయోగం కాకూడదు. అది రైతుకు లాభం చేకూర్చే ఒక స్థిరమైన వ్యవస్థ కావాలి. భూమిని కాపాడే బాధ్యతను రైతుపై వేసినప్పుడు, ఆ రైతు జీవన భద్రతను చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం, సమాజంపై ఉంది. ప్రోత్సాహం అంటే కేవలం ప్రశంసలు కాదు.. గిట్టుబాటు ధర, నమ్మకమైన మార్కెట్. ఆ రోజు వచ్చినప్పుడే 'సేంద్రియం' ఒక నినాదంగా కాకుండా దేశాన్ని ఆరోగ్యవంతం చేసే విప్లవంగా మారుతుంది. - **జి.అజయ్ కుమార్**



## ఘనంగా అయ్యప్ప స్వామి 17 వ మహా పడి పూజ

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో ని విష్ణు పురి కాలనీ లో ఆదివారం గురు స్వామి సాయి కిరణ్ ఆధ్వర్యంలో 17 వ మహా పడి పూజ కార్యక్రమాని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పడి పూజ కార్యక్రమం లో అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూజలో స్వాములు భజనలతో ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం స్వాములకు అన్న దాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో విశాల్ యాదవ్, రామచందర్, మురళి, ప్రదీప్ , హరీష్ స్వామి, నవీన్ స్వామి, మహాలక్ష్మి. ప్రవళిక , కీర్తన్, తదితరులు పాల్గొన్నారు.

## శబరిమల యాత్ర కి వెళుతున్న స్వాములకు ఆర్థిక సహాయం అందజేసిన గుండా నిరంజన్



**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:**మల్కాజిగిరి వినాయక నగర్ డివిజన్ లో నివసించే మధు, నవీన్ అయ్యప్ప స్వాములు ఇరుముడి కట్టుకొని శబరిమల యాత్ర కు బయలుదేరుతున్న సందర్భంగా శబరి యాత్ర ఖర్చులకోసం మల్కాజిగిరి వినాయక నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండా నిరంజన్ స్వాములకు ఇరువురికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అయ్యప్ప దీవె నలు వినాయక నగర్ డివిజన్, నియోజకవర్గ ప్రజలపై ఉండాలని మైనంపల్లి హనుమంత రావు సహకారంతో ఎవరికి ఎవసరం ఉన్న చూసుకుంటున్నట్లు నిరంజన్ తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డినీ మర్యాదపూర్వంగా కలిసిన కేర్చిపల్లి సర్పంచ్ మద్దెల మంజుల నాగరాజు




**క్రైమ్ మిర్రర్ వలిగొండ:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కేర్చిపల్లి గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ సీనియర్ నాయకులు ప్రజలు కార్యకర్తలు ఆదివారం భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు,మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి నూతన సర్పంచ్ మద్దెల మంజుల నాగరాజును సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు,యువకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భవిష్యత్తును మార్చే సహజ అద్భుతం - సూర్యపుత్ర

- రసాయన రహిత సాగుకు కొత్త సూర్యోదయం: రైతుల ఆశగా 'సూర్యపుత్ర'
- రసాయనాలకు చెక్: పంటలకు ప్రాణం పోస్తున్న సూర్యపుత్ర
- దేశీ గోమూత్రంతో సాగు విప్లవం
- రైతుల్లో ఆదరణ పొందుతున్న సూర్యపుత్ర
- ప్రకృతి స్నేహపూర్వక వ్యవసాయానికి దారి చూపుతున్న సూర్యపుత్ర
- పంటలకు ఆరోగ్యం - రైతుకు భరోసా: సూర్యపుత్ర సహజ ద్రావణం

**అనంతపురం, డిసెంబర్ 28(క్రైమ్ మిర్రర్):** రసాయనాల ఆధిపత్యంలో చిక్కుకున్న వ్యవసాయ రంగానికి ప్రత్యామ్నాయంగా, ప్రకృతి స్నేహపూర్వక సాగు వైపు రైతులను నడిపిస్తున్న సూర్యపుత్ర సహజ వ్యవసాయ ద్రావణం విశేష ఆదరణ పొందుతోంది. డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన ఈ ద్రావణం రైతుల ఆశలకు కొత్త దిశను చూపుతోంది. పూర్తిగా సహజ పద్ధతిలో దేశీ గోమూత్రంతో పాటు కలబంద, కుంకుడుకాయ, శ్రీకాకాయ, ఉసిరి, వేప, జామ ఆయిల్ వంటి ఏడు రకాల ఔషధ మొక్కల సారాలతో సూర్యపుత్రను తయారు చేసినట్లు ఫౌండేషన్ చైర్మన్, స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ రామిశెట్టి శివశంకర్ తెలిపారు. ఈ ద్రావణంలో ఉన్న సహజ పదార్థాలు మొక్కలకు అవసరమైన పోషకాలు, ఖనిజాలు, జీవక్రియ పదార్థాలను సమృద్ధిగా అందిస్తాయని ఆయన వివరించారు. అలాగే ఇది శిలీంద్ర, పురుగు సంబంధిత వ్యాధుల నుంచి పంటలను రక్షించడంతో పాటు, పిచికారీ చేసినప్పుడు ఆకులపై సమానంగా పాకే లక్షణం కలిగి ఉందని చెప్పారు. సూర్యపుత్రను జీవామృతం, వానపాముల ద్రవం, గుడ్డు ద్రావణం, చేపల సారం వంటి ఇతర సహజ ఎరువులతో




కలిపి వినియోగిస్తే పంటలు మరింత ఆరోగ్యంగా, దిగుబడి పెరిగేలా పెరుగుతాయని ఆయన తెలిపారు. దేశీ ఆవుల గోమూత్ర సేకరణ, ద్రావణం తయారీ ప్రక్రియ ద్వారా రైతులకు అదనపు ఆదాయం లభిస్తుండగా, మహిళలు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయని పేర్కొన్నారు. దేశీ గోవుల సంరక్షణతో పాటు ప్రకృతి స్నేహపూర్వక వ్యవసాయాన్ని ప్రోత్సహించడమే సూర్యపుత్ర యొక్క ప్రధాన లక్ష్యమని డాక్టర్ రామిశెట్టి శివశంకర్ స్పష్టం చేశారు.

# గోపాల్ నగర్ కమ్యూనిటీ హాల్‌లో కాలనీ సంక్షేమ సంఘాలతో సునీత రాము యాదవ్ ప్రత్యేక సమావేశం

- మల్కాజ్‌గిరి నియోజకవర్గంని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలో ని గోపాల్ నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఉత్తమ్ నగర్ నుంచి జ్యోతి నగర్ వరకు ఉన్న వివిధ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో, స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గౌతమ్ నగర్ పరిసర ప్రాంతాల కాలనీవాసులు తమ ప్రాంతాల్లో నెలకొన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా బాక్స్ డ్రైన్లు, స్పీడ్ బ్రేకర్లు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, ఆర్‌యూబి నిర్మాణం, త్రాగునీటి సమస్య, రైల్వే ఖాళీ స్థలాల్లో పార్కుల అభివృద్ధి, ఇంకుడు గుంతల నిర్మాణం, మ్యాన్‌హోల్స్‌పై మూతలు వేయడం, పారిశుద్ధ్య నిర్వహణ, డ్రైనేజీ ఓవర్‌ఫ్లో సమస్యల నివారణ, ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు వంటి అంశాలను వివరించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని



తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే కాలంలో మల్కాజ్‌గిరిని అన్ని రంగాల్లో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తామని పునరుద్ఘాటించారు. మల్కాజ్‌గిరి అభివృద్ధికి తాను చేసిన కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, బీఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, మేకల రాము యాదవ్, మురుగేష్, ప్రభాకర్ గౌడ్, బైరు అనిల్, సిద్ధి రాములు, కిట్టు, నగేష్, హేమంత్ పటేల్, రాజశేఖర్ రెడ్డి, నర్సింగ్ రావు, అలాగే స్థానిక కాలనీవాసులు కృష్ణ కుమార్, నాగేశ్వరరావు, కిరణ్ పాట్నాయక్, వెంకటయ్య, శ్రీనివాస్, నూర్ అహ్మద్ అలీ, డేనియల్, మైసయ్య, సయ్యద్ జానీ, రాము బబుల్ రెడ్డి, కెప్టెన్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

- అందజేసిన డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:**యధాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూర్ గ్రామానికి చెందిన వెలిమినేటి శంకరాయ్యా గుండె పోటుతో మరణించడం జరిగింది.మృతుడి కుటుంబన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకి ఆర్థిక సహాయంగా 5,000/ఐదు వేల రూపాయలు డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి ఆనంత రెడ్డి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుక్క ముత్యాలు ఉప సర్పంచ్ గోడేట్టి సత్యం యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నర్సింహా మరియు వార్డ్ మెంబెర్లు వేముల అనిల్ బాసాని శ్రీను పులగలా మత్స్యగిరి రేఖ మచ్చగిరి కాంగ్రెస్ కార్యకర్తలు దమర అనంత చారి కొప్పుల బాలరాజు పోలేపక నర్సింహా పిట్టల సుదర్శన్ సూరికంటి నాగిరెడ్డి ఈరటి అర్జున్ జీనుకాల మచ్చగిరి కొప్పుల మధు, తదితరులు పాల్గొన్నారు.



# కడ్తాల్ మహేశ్వర మహా పిరమిడ్‌లో కన్నులపండువగా పత్రీజీ ధ్యాన మహాయాగం

**సమాజంలో ఎనిమిది రకాల మానవులు ఉంటారు : బ్రహ్మర్షి పత్రీజీ**



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కడ్తాల్):** మనుషుల్లో ఎనిమిది స్థితులుంటాయని బ్రహ్మర్షి పత్రీజీ తెలిపారు. మొదటిదైన మూలధార స్థితిలో ఉన్నవారికి ఎలాంటి జీవిత లక్ష్యం ఉండదన్నారు. రెండవది స్వాధిష్టానం స్థితిలో ఉన్నవారు నేను గొప్పవాడిని అనే అహంకారం కలిగి ఉంటారని, మూడోవదైన మణిపూరక స్థితిలో గల వారు పైన పటారం లోన లోటారం అనే విధంగా ఉంటారని, నాలుగోదైన అనాహతచక్రంలో ఉన్నవారు ముని లాగా మౌనంగా ఉంటారని, ఐదవదైన విశుద్ధ చక్రంలో ధ్యానయోగిలా ఉంటారని, ఆరోవ స్థితి అయిన ఆజ్ఞాచక్రంలో ఉన్నవారి మాటే వేదమవుతుందని చెప్పారు. అలాగే ఏడవదైన సహస్రార స్థితిలో ఉన్నవారు సేవా భావం కల్గివుంటారని, ఏదైన కాని, ఉంటే ఉండని, పోతేపోని అనే వారు ఎనిమిదవ స్థితిలో ఉండేవారని, వారే పిరమిడ్ మాస్టర్లని స్పష్టం చేసారు. మరో సందేశంలో ఏది నిత్యమో ఆదే సత్యమని, మనం దేని వెంబడి పరిగెడుతున్నామో తెలుసుకోవాలన్నారు. ఆత్మ, చైతన్యం మాత్రమే నిత్యం అని స్పష్టం చేసారు.



**ప్రాచీనకాలం నుంచి ఆనాపానసతి ఉంది- డాక్టర్ యుగందర్**


ప్రాచీన కాలం నుంచి ఆనాపానసతి ఉందని, వేదాల్లో, ఉపనిషత్తుల్లో కూడా చెప్పబడిందని డాక్టర్ యుగేందర్ తెలిపారు. అదేవిధంగా గౌతమి బుద్ధుడు, ఓషో లాంటి వారు కూడా ఆనాపానసతి గురించి తెలియజేసారని చెప్పారు. మనసు అస్తవ్యస్తంగా ఉన్నప్పుడు శ్వాస ఒక రకంగా ఉంటుందని, కళ్ళు మూసుకుంటే అనేక రకాలుగా ఉంటుందని చెప్పారు. శ్రవణం కూడ ధ్యానమే అని స్పష్టం చేసారు. ఎలాంటి ప్రయత్నం లేకుండా శ్వాస ఎలా ఉంటే అలానే గమనించాలని సూచించారు. ఉచ్ఛ్వాస నిచ్ఛ్వాస లో నిచ్ఛ్వాస ఎంతో ముఖ్యమైనదని, నిచ్ఛ్వాసలో చివరి క్షణం మరింత ముఖ్యమైనదని తెలిపారు. ఈ స్థితిలో శ్వాస శక్తి లాగా మారుతుందని, ఆతర్వాత చైతన్యగా మారి మూలచైతన్యంలోకి వెళుతుందని చెప్పారు. ఈ సమయంలో మన ఆలోచనలు, మన భావోద్వేగాల పరిశుద్ధి జరుగుతోందని, పరిశుద్ధి జరిగిన తర్వాత జరిగేదానిని నిర్వాణ అంటారని తెలిపారు. అనాపానసతిని వేదాల్లో ప్రాణప్రాణి స్మృతి అంటారని వెల్లడించారు. ధ్యాస అతి ముఖ్యమైనదని, దృష్టి నుంచి ధ్యాస తయారవుతుందని నిర్మలంగా, తదేకంగా, దయగా చిన్నపిల్లాడిలా ధ్యాసపై దృష్టి పెట్టాలని సూచించారు. ధ్యాన శ్వాస, ధ్యాస, ధారణ, ధ్యానంతో ధ్యాన స్థితిలోకి వెళుతామని, ధ్యానస్థితి అంటే ఆత్మస్థితి అని, ఈ స్థితిని అనుభవించాలంటే 8 పద్ధతులను ఆచరించాల్సి ఉంటుందని చెప్పారు. ప్రతీజీ ధ్యాన మహాయాగంలో ప్రతి రోజు ప్రదర్శిస్తున్న రూరల్ మాస్టర్ల ఏవీలు ధ్యానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఇందులో భాగంగా అనకాపల్లి జిల్లా పూడిమడక గ్రామానికి చెందిన పిరమిడ్ మాస్టర్ సన్యాసిరావు ఏవీ ధ్యానులకు ఎంతో ప్రేరణనిచ్చింది. ఈ సందర్భంగా సన్యాసిరావు మాట్లాడుతూ తాను ట్రైన్ లో షిరిడి వెళుతుండగా చదివిన పుస్తకం తన జీవితాన్నే మార్చివేసిందని చెప్పారు. ధ్యాన మార్గంలోకి రాకముందు చనిపోదామనుకున్న తాను ధ్యానమార్గంలోకి వచ్చిన తర్వాత తన జీవితం ఎంతో ఆనందదాయకంగా మారిందని చెప్పారు. అయితే తమది మత్స్యకారుల గ్రామమని, అక్కడ మగవాళ్లు విపరీతంగా మద్యం తాగి ఆడవాళ్లను హింసించేవారని, దీంతో తన గ్రామస్తుల్లో మార్పు తీసుకొచ్చేందుకు గ్రామంలో తన ఇంటిముందే ధ్యాన మందిరాన్ని నిర్మించి ధ్యాన ప్రచారం మొదలుపెట్టానని చెప్పారు. ఎన్ని ఆటుపోట్లు ఎదురైన భయపడకుండా ధ్యానం, శాకాహార ప్రచారం చేస్తున్నానని తెలిపారు. పూడిమడక గ్రామాన్ని ప్రతి పిరమిడ్ మాస్టర్ సందర్శించాలని ఆహ్వానించారు





**స్త్రీయే వెలుగు అంశం....**

పత్రీజీ ధ్యాన మహాయాగంలో ఏడవ రోజు నిర్వహించిన జ్ఞాన సభ కార్యక్రమంలో "స్త్రీయే వెలుగు" అనే అంశం గురించి చర్చాకార్యక్రమం జరిగింది. ఇందులో ధ్యాన జగత్ మాసపత్రిక చీఫ్ ఎడిటర్ స్వర్ణలత, సేత్ కౌన్సిలర్ శ్రీనివాసరావు, సీనియర్ మాస్టర్ సురేష్, పత్రీజీ వెజిటేరియన్ మూవ్‌మెంట్ ఫౌండర్ సుమంగళి, స్పిరిచ్యువల్ న్యూ ఏజీ సైన్స్ మాగజైన్ మేనేజింగ్ ఎడిటర్ సృజన, సీనియర్ మాస్టర్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ స్వర్ణలత మాట్లాడుతూ స్త్రీ తత్వం, ప్రతి మనిషిలో ఉంటుందని తెలిపారు. స్త్రీ తత్వం అంటే సహనం, అవగాహన, త్యాగం, ఒర్పు, మృదుతత్వం వంటి లక్షణాలను కలిగివుంటారని చెప్పారు. మాస్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ స్త్రీ ఇద్దరికి తల్లి అవుతుందని, స్త్రీ నుంచే కుటుంబానికి శక్తి అందుతుందని చెప్పారు. మాస్టర్ సురేష్ మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్నీ చేయగల సమర్థులన్నారు. సృష్టిలో ఉన్నవన్నీ కూడా ఓ స్త్రీలో ఉండడం వలన స్త్రీని సృష్టితో పోలుస్తారని మాస్టర్ సృజన వెల్లడించారు. ధ్యానం ద్వారా స్త్రీ తత్వం తెలుసుకుంటామని చెప్పారు. సాధారణ మహిళగా ఉన్న తాను ధ్యానం ద్వారానే నేడు పలు ప్రాంతాల్లో తిరిగుతూ ధ్యానం, శాకాహారం ప్రచారం చేయగల్గుతున్నానని మాస్టర్ సుమంగళ తెలిపారు.




## 8వ కాలనీలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవం గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో



**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ డిసెంబర్ 29 న్యూస్:** ఆదివారం 8వ కాలనీలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ 140వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండేటి రాజేష్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జెండాను ఆవిష్కరించి, కాంగ్రెస్ ఆవిర్భావ చరిత్రను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మారెల్లి రాజిరెడ్డి, మాజీ కార్పొరేటర్ శంకర్ నాయక్, మాజీ డిప్యూటీ మేయర్ సాగంటి శంకర్ మాట్లాడుతు దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో, తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన పార్టీ కాంగ్రెస్ అని గుర్తుచేశారు. ప్రజా పాలనతో ప్రజల పక్షాన ముందుకు సాగుతున్న పార్టీగా కాంగ్రెస్ నిలిచిందని పేర్కొంటూ, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరు తొలగించి పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపిస్తూ, కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. గ్రామీణ ప్రజలకు ఉపాధి భరోసా ఇచ్చే పథకాలను బలహీనపరచడం సరికాదని, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చాట్ల సదానందం, అనుము రాములు, మార్క రాజు, దశరథం గౌడ్, ఆకుల రాజిరెడ్డి, దేవనపల్లి చక్రపాణి, యాదగిరి తిరుపతి, శనిగారం తిరుపతి, ఇరికి మహేష్, ఓదేలు, సారయ్య నాయక్, జాతీయ విద్యార్థి సంఘం ప్రతినిధి పరకాల ప్రశాంత్ గౌడ్, పట్టణ సోషల్ మీడియా ప్రతినిధి మేకల అజయ్, మోత్కు అవినాష్, పూజారి రాకేష్, కుమార్ యాదవ్, దేవయ్య, సాదుల శ్రీను, గరిగంటి సతీష్, అక్షయ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సాగర్ నీటి మెయిన్ పైపులైను లీకేజీ పనులు పరిశీలించిన

**సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి**



**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 28(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఆదేశానుసారం నారాయణపురం మండల కేంద్రంలోని హాస్పిటల్ రోడ్డు మెయిన్ సాగర్ పైపులైను గత రెండు సంవత్సరాలుగా పగిలిపోయి నీరు వృధాగా పోవడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో నూతన సర్పంచిగా బాధ్యతలు చేపట్టిన ఉప్పల విజయలక్ష్మి -లింగస్వామి ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి వార్డు మెంబర్లతో కలిసి సాగర్ నీటి మెయిన్ పైప్ లైన్ పనులను సందర్శించారు... ఈ కార్యక్రమంలో నారాయణపురం మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, మాజీ ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య, గ్రామ ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి , వార్డు సభ్యులు మందుగుల బాలకృష్ణ, పందుల యాదగిరి, సురపల్లి వెంకటేష్, మహమ్మద్ అలీమా యూసుఫ్, చిలువేరు రమాదేవి శంకర్, పట్నం బాలకృష్ణ గౌడ్, సింగపంగా ప్రశాంతి రమేష్, సింగం బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు

# టెట్ పరీక్ష కు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించాలి



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** జనవరి మూడో తేదీ నుంచి ప్రభుత్వం నిర్వహిస్తున్న టెట్ పరీక్షకు ప్రభుత్వం ఆన్ డ్యూటీ సౌకర్యాన్ని కల్పించాలని జిల్లా పిఆర్టియు తెలంగాణ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎస్ సాయి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సొంత జిల్లా కేంద్రాలలో కాకుండా రాష్ట్ర రాజధానిలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం, అట్టి కేంద్రాలు కూడా రవాణా సదుపాయాలు లేని సుదూర కళాశాలలో పరీక్షలు నిర్వహించడం, ఎంతవరకు సమంజసం అని, అదేవిధంగా సుమారుగా 70 వేల మంది ఉపాధ్యాయులు పేపర్ వన్, పేపర్ టు పరీక్షలు రాస్తున్నారు. వయోభారంతో సుదూర ప్రయాణం చేయడం వల్ల చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఇబ్బందులు పడుతున్నారు. పదవీ విరమణకు దగ్గర్లో ఉన్నవారికి ఆన్లైన్ విధానంలో పరీక్షలు నిర్వహించడం సమంజసం కాదని, వీరికి మ్యానువల్ పద్ధతిలో పరీక్షలు నిర్వహించాలని సంఘ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. కంప్యూటర్ పై పరిజ్ఞానం లేని ఉపాధ్యాయులు ఆన్లైన్లో పరీక్షలు రాయడం ఎంతవరకు సమంజసం అని, అదేవిధంగా క్వాలిఫైయింగ్ మార్కులు అందరి ఉపాధ్యాయులకు సమానంగా ఉండాలనికొన్ని సామాజిక వర్గాలకు క్వాలిఫై విధానం ఎక్కువ, మరి కొందరికి తక్కువ నిర్ణయించడం సరైన పద్ధతి కాదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా టెట్టు పరీక్షా కేంద్రాన్ని 33 జిల్లాలలో ఏర్పాటు చేయాలని కోరారు.

## విధుల్లో మానవత్వం... ప్రమాద స్థలంలో మానవీయ స్పందన...ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రాణరక్షణలో ముందుండి ప్రమాద బాధిత మహిళను ఆసుపత్రికి చేర్చిన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్

**పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ డిసెంబర్ 29న్యూస్:**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్, గోదావరిఖని మున్సిపల్ టీ జంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మోటార్సైకిల్పై ప్రయాణిస్తున్న దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. సంఘటన సమయంలో అక్కడే ఉన్న రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీ బి. రాజేశ్వరరావు వెంటనే స్పందించి గాయపడిన వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అలాగే ప్రమాదానికి కారణమైన కారును, డ్రైవర్ను గోదావరిఖని వన్ టౌన్ పోలీసులకు అప్పగించారు. విధుల్లో భాగంగా ట్రాఫిక్ నియంత్రణను సమర్థవంతంగా నిర్వహిస్తూనే, మానవత్వాన్ని చాటుతూ ఇన్స్పెక్టర్ చూపిన చొరవను స్థానికులు అభినందించారు.



ఈ ఘటనతో ట్రాఫిక్ పోలీసులు ప్రజల భద్రతతో పాటు ప్రాణరక్షణలోనూ ముందుంటారనే నమ్మకం ప్రజల్లో మరింత బలపడిందని వారు పేర్కొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ధ్వంసమైన పైపులైన్లు, మరుగుదొడ్ల పనుల ప్రారంభం

**సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి**

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 28(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరుగుదొడ్లు లకు నీటి సౌకర్యం సరిగా లేకుండా ధ్వంసమైన పైపులైను ఆదివారం స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి దృష్టికి రాగా వాటిని పరిశీలించి వెంటనే మరమ్మత్తులు నిర్వహించి ప్రజలకు, ఆసుపత్రి సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం లేకుండా ఉండాలని వసతులు కల్పించారు. 2,000 లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంకును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప



సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, మాజీ ఎంపీటీసీ బచ్చన గోని గాలయ్య, వార్డు సభ్యులు మందు గుల బాలకృష్ణ, పందుల యాదగిరి, సూరపెల్లి వెంకటేష్, మహమ్మద్ అలీమా యూసుఫ్, చిలువేరు రమాదేవి శంకర్, పట్నం బాలకృష్ణ గౌడ్, సింగపంగా ప్రశాంతి రమేష్, సింగం బిక్షపతి నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం : ఎడపల్లి సర్పంచ్ మోతే నీలరాణి

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** మహాదేవపూర్ మండలం ఎడపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోతే నీలరాణి -సాంబయ్య, ఉపసర్పంచ్ గోగుల రాజమద్దుల కృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అలాగే ఎంఎన్ఆర్జీఈఏ ద్వారా గ్రామీణ ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించిందని, విద్య%-%ఆరోగ్య రంగాలకు పెద్దపీట వేసి సామాజిక న్యాయానికి కట్టుబడి పనిచేస్తున్న పార్టీ కాంగ్రెస్ అని పేర్కొన్నారు. దేశానికే కాదు, గ్రామ స్థాయి అభివృద్ధికి కూడా కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను ఈ



సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చేకూర్తి శంకర్, వార్డు సభ్యులు చేకూర్తి శేఖర్, మోతే నాగమణి%-%సమ్మయ్య, కన్నూరి పద్మ%-%రవి, కుమ్మరి చిన్న లక్ష్మయ్య, గోరంట్ల రాజు, గొర్రె శివశంకర్, సంపత్, గోగుల ఎర్రయ్య, చేకూర్తి మల్లయ్య, చేకూర్తి లక్ష్మయ్య, కుమ్మరి రామచంద్రం, కుమ్మరి బాపు, కుమ్మరి నరేష్, చేకూర్తి రాజశేఖర్, కన్నూరి రాజసమ్మయ్య, చేకూర్తి శంకరయ్య, దుర్గం కుమార్, కుమ్మరి దేవస్వామి, యూత్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటి నిర్మాణానికి మెటీరియల్ పంపిణీ చేసిన

**పుట్టపాక ఉప సర్పంచ్ బండమీది కిరణ్ కుమార్**

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 28(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పుట్టపాక గ్రామానికి చెందిన పిట్ట ముత్యాలు ఇందిరమ్మ ఇల్లు బేస్ మెంట్ వరకు కట్టి పైపనులు చేసుకోలేని పరిస్థితిలో ఆర్థిక ఇబ్బంది ఉందని తెలుసుకొని పుట్టపాక ఉపసర్పంచ్ బండమీది కిరణ్ కుమార్ ఒక ట్రిప్పు ఇటుకను ఇప్పియడం జరిగింది దానికి వారి కుటుంబ సభ్యులు సంతోష వ్యక్తుపరిచారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ పుట్టపాకలో పేదవారికి ఎవరికి సమస్య వచ్చినా కష్టమొచ్చిన కచ్చితంగా అక్కడ మేము ఉండి మా వంతు సహాయంగా అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిట్ట కృష్ణ, గజం భద్రయ్య,బండమీది రాజు, సుక్క శంకర్, గంజి సునీల్, పిట్ట సుధాకర్,చెరుపెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** మండల పరిధిలోని జిల్లెల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ 140 వ ఆవిర్భావ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, విజిలెన్స్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు ముఖ్య అతిథిగా హాజరై కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాములు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన చారిత్రక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, అంబేద్కర్ వంటి మహానుభావుల ఆలోచనలతో ముందుకు సాగిన పార్టీ కాంగ్రెస్ అని రాములు గుర్తు చేశారు. ప్రజాస్వామ్యం, లౌకికత్వం, సామాజిక న్యాయం, సమానత్వం కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతాలని, పేదలు, రైతులు, కార్మికులు, మహిళలు, యువత సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం అని రాముల పేర్కొన్నారు. నేటి పరిస్థితిలో ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ప్రత్యామ్నాయ శక్తిగా నిలుస్తుందని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత ముందుకు తీసుకెళ్తామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకల్లో జిల్లెల్ల గ్రామ సర్పంచ్ కొమ్మగోని రాజేశ్వరి రవిగౌడ్, ఉప సర్పంచ్ ఎముక రవి, గ్రామ కమిటీ అధ్యక్షులు ముచర్ల శ్రీకాంత్ రెడ్డి, హనుమాన్ దేవాలయ వైస్ చైర్మన్ వీరెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి, వార్డు సభ్యులు గుమ్మకొండ నాగమణి మహేందర్, డొక్కా చెన్నమ్మ జంగయ్య ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాప మల్లయ్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎముక శ్రీహరి, మాజీ వార్డు సభ్యులు గుమ్మకొండ బాల్ జంగయ్య, పట్టపర్ల సత్యనారాయణ గౌడ్, నాయకులు మొక్తాల బాల్ జంగయ్య,వీరెడ్డి కృష్ణా రెడ్డి, కుర్వ సంఘం అధ్యక్షులు చిక్కొండ బీరయ్య, కుమ్మరి బాలకృష్ణ, చిక్కొండ మల్లయ్య, చిక్కొండ శ్రీశైలం, చిక్కొండ పర్వతాలు, ముష్టి శ్రీనివాస్, డొక్కా బాల్ రాజ్, కుమ్మరి శ్రీరాములు, జమ్ముల కృష్ణ, నాప బీరయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నూతనకల్ లో కాంగ్రెస్ శ్రేణులు ఆదివారం ఘనంగా నిర్వహించాయి. డీసీసీ కార్యదర్శి కృష్ణ నాయక్ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువల కాపాడటం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని వారు పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈనాటి కార్యక్రమంలో దిర్శనపల్లి గ్రామ సర్పంచ్ పాండవుల లింగన్న, నూతనకల్ ఉప సర్పంచ్ నాగం సరిత, మండల కాంగ్రెస్ నాయకులు భురెడ్డి సంజీవరెడ్డి,తోనకునూరి సైదులు గౌడ్,ఇమ్మారెడ్డి మహేష్ రెడ్డి,బంటు బద్రి, మద్దెల సురేందర్ గౌడ్, బద్దం ప్రశాంత్



రెడ్డి,మూడ్ శంకర్ నాయక్, కుంట్ల చంద్రారెడ్డి,మేడిపల్లి అశోక్,నకిరకంటి మధు, మూడ్ మోహన్,కందుకూరి శ్రీకాంత్, దేవరకొండ సాయి, మరికంటి అశోక్, మూడ్ చందు,నకిరకంటి మధు, పొట్టపెంజర శ్రీకాంత్, మురగుండ్ల ఉప్పలయ్య మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు .

# అక్రీడేషన్లు వచ్చింది మా యూనియన్ పోరాట ఫలితమే.

**పనిచేసే చిట్టచివరి జర్నలిస్టుకు సంక్షేమం అందేలా కృషి చేస్తాం.**

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** మండలానికి ఒక అక్రీడేషన్ కార్డు వల్ల రంగారెడ్డి జీహెచ్ఎంసిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ మండలంతో సంభందం లేకుండా కార్డులు ఇవ్వాలని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి ని కోరిన టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా, కార్యదర్శి సత్యనారాయణ. ఈ సమస్య పరిష్కారానికి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఐజేయూ జాతీయ కార్యదర్శి వై నరేందర్ రెడ్డి , రాష్ట్ర అధ్యక్షులు విరహత్ ఆలీ , కార్యదర్శి రాంనారాయణ , రాష్ట్ర కోశాధికారి వెంకట్ రెడ్డి , హైదరాబాద్,మేడ్చల్ జిల్లాల అధ్యక్షులు శిగ శంకర్ గౌడ్ ,బాల్ రాజు, తదితరులతో కలిసి మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి గారితో భేటీ అయ్యారు. గత రెండేళ్లుగా నూతన అక్రీడెషన్ కార్డులు జారిచేయక పోవటంపై, ఇతర సమస్యలపై ధర్నా నిర్వహిస్తే ప్రభుత్వం వెంటనే స్పందించి, సమావేశం నిర్వహించి,అక్రీడెషన్లకు సంభందించి జీ ఓ విడుదల చేశారాని ఇది టీయూడబ్ల్యూజే విజయం అని అన్నారు. నూతన జీవో బాగుందని, అర్హులైన వారికి కార్డులు అందుతాయాన్నారు.

**జీవో 252 ను సవరించాలని విజ్ఞప్తి**

సానుకూలంగా స్పందించిన తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి

అక్రిడిటేషన్ ల కోసం నూతనంగా విడుదలైన జీవో 252 లో మండలానికి ఒక్క అక్రిడిటేషన్ నిబంధనతో రంగారెడ్డి జిల్లా జర్నలిస్టులు ఆందోళకు గురికావాల్సిన అవసరం లేదని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారన్నారు.. నూతన జీవో లో మండలానికి ఒక్క కార్డు నిబంధన వల్ల గ్రేటర్ పరిధిలో అర్బన్ మండలాలో ప్రధాన పత్రికలలో పనిచేస్తున్న జర్నలిస్టులకు



అన్యాయం జరిగే ప్రమాదం ఉందని మీడియా అకాడమీ చైర్మన్ ద్రుష్టి కి ఆదివారం తీసుకెళ్లడం జరిగింది. రంగారెడ్డి జిల్లాలోని శేరిలింగంపల్లి, ఎల్ బీ నగర్, మహేశ్వరం, రాజేంద్ర నగర్, ఇబ్రహీంపట్నం, నియోజకవర్గాల్లో ప్రధానంగా గతంలో కన్నా పనిచేస్తున్న జర్నలిస్టుల కార్డులు తగ్గే అవకాశం ఉంది. కాబట్టి ఈ అంశంపై రంగారెడ్డి యూనిట్ లేవనేత్తిన అంశాలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకునే అవకాశం ఉంది. హెచ్ యూజె, మేడ్చల్, రంగారెడ్డి, జిల్లా ల ప్రతినిధుల బృందం ఈ మేరకు కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. అర్బన్ మండలాలో ప్రధాన పత్రికలలో కనీసం నలుగురు నుంచి 6 మంది విలేకరులు పనిచేస్తున్నారని ఒకటే కార్డు విధానం తో మిగిలిన వారికి నష్టం జరుగుతుందని వివరించారు. గతంలో మాదిరిగా పనిచేస్తూన్న వారికి కార్డులు వచ్చేలా జీవో ను సవరించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఇందుకు మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించారన్నారు.. నిజమైన జర్నలిస్టులకు ఇబ్బందులు తలేత్తకుండా చూస్తామని తెలిపారు. తన ద్రుష్టి కి వచ్చిన వాటిని పరిశీలించి ఖచ్చితంగా సవరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# రాంపూర్,గౌరారం గ్రామలలో నట్టల నివారణ మందుల పంపిణీ

**పిట్లం క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని రాంపూర్(కలన్) గ్రామంలో 600 గొర్రెలు,150 మేకలు మరియు గౌరారం గ్రామంలో 600 గొర్రెలు,200 మేకలకు ఆదివారం నట్టల నివారణ మందులను పశు వైద్య సిబ్బంది వేయడం జరిగిందని పిట్లం మండల పశు వైద్యాధికారి డా. సంతోష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ సర్పంచ్ గుంట అనిత-హన్మాన్లు,ఉప సర్పంచ్ మందడి శ్రీధర్ రెడ్డి,గౌరారం సర్పంచ్ హన్మంత్ రావు,ఉప సర్పంచ్ దొడ్లే హనుమాన్లు,గోపాలమిత్ర సంగమేశ్వర్,సిబ్బంది,వార్డు సభ్యులు, గ్రామ రైతు సోదరులు,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా భాషబోయిన భాస్కర్ ముదిరాజ్

**కోదాడ:** కోదాడ మండలం ఎర్రవరం గ్రామానికి చెందిన భాష బోయిన భాస్కరరావు ను హైదరాబాదులో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్ చేతుల మీదుగా నియామక పత్రము అందజేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో భాష బోయిన భాస్కరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ముదిరాజులను ఒక తాటిపై తీసుకొని వచ్చి నిద్ర సంఘమును బలోపేతం చేస్తానని ముదిరాజులను బిసి-డి నుంచి ఏ లోకి మార్చుటకు గాను ముదిరాజులకు ప్రత్యేకమైన కార్పొరేషన్ ఏర్పాటు చేయుటకు మత్స్య సహకార సంఘాలను బలోపితం చేయుటకు కృషి చేస్తానని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మనముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజు మరియు ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు చార్మినార్ ఏసీపీ మాజీ బుడిగి అంజయ్య వాయిల సింగారం మత్స్య సహకార సంఘం మాజీ చైర్మన్ గుండ్లపల్లి వెంకన్న బోళ్ల కరుణాకర్ తమ్మనబోయిన గోపి రాజు తదితరులు పాల్గొన్నారు



# ఇసుక క్వారీలో అక్రమ వసూళ్లు

ఇబ్బందులకు గురి చేస్తారని లారీ డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇసుక క్వారీలో సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. దీంతో ఇసుక కాంట్రాక్టర్ ఇష్టం సారంగా లోడింగ్ చార్జీలు వసూలు చేస్తూ జీరో దందా కొనసాగిస్తున్నారు.

**అధికారుల పర్యవేక్షణా లోపం..**

ఇసుక క్వారీల్లో డంపింగ్, లోడింగ్, తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాల్సిన సంబంధిత జిల్లా అధికారులు క్వారీల వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. రోజుల తరబడి వేటింగ్ చేయించడమే కాకుండా బలవంతంగా లోడింగ్ చార్జెస్ వసూలు చేస్తున్నారని కొందరు లారీ డ్రైవర్లు క్వారీ యజమానులను నిలదీయగా ఇదంతా మాకు మామూలే.. అందరికీ తెలిసిందే.. అని చెప్పడం గమనార్ధం.



# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 'జిఎంజిహెచ్ఎస్ డైరీ ఆవిష్కరణ'

- ప్రజాస్వామ్య రక్షణలో బాధ్యతాయుతమైన వృత్తి పాత్రికేయవృత్తి : కరస్పాండెంట్ శశి
- పాత్రికేయుల సమక్షంలో, డైరీ ఆవిష్కరణ ఎంతో ఆనందం : ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మిన్నుబాయ్



**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** సమాచారాన్ని నిష్పక్షపాతంగా, నిజాయితీగా ప్రజలకు చేరవేస్తూ, సమాజ శ్రేయస్సు కోసం పనిచేసే బాధ్యతాయుతమైన, పవిత్రమైన వృత్తి పాత్రికేయ వృత్తి అని కరస్పాండెంట్ శశి అన్నారు. మహాదేవపూర్ మండల కేంద్రంలోని గుడ్ మార్నింగ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి పాత్రికేయులకు డైరీలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఎంఎం శశి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా, ప్రజలు మరియు వ్యవస్థతో పాటు వైజ్ఞానం విద్య, సామాజిక విశ్లేషణ తో సమాజ శ్రేయస్సు కోసం, స్వార్థం లేకుండా నిర్వహించబడే ఏకైక వృత్తి పాత్రికేయ వృత్తి అని, అన్యాయాన్ని ఎదిరించి న్యాయం అందించే వరకు పోరాడి, సమాజానికి ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ, ప్రజలను చైతన్యవంతులను చేసే పవిత్ర వృత్తి 'పాత్రికేయ వృత్తి' అని అన్నారు. విద్యతో విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే లక్ష్యంగా ముందుకు తీసుకు వెళుతున్న ఒక పాఠశాల నిర్వాహకునిగా, పాత్రికేయ వృత్తిపై తమకున్న గౌరవం విలువ, పాత్రికేయులు మరింత నిష్పక్షంగా సమాజ సేవకులుగా మరింత సంకల్పంతో ముందుకు సాగాలని, చిరు ఆకాంక్షతో నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమం పాత్రికేయుల సమక్షంలో నిర్వహించడం తనకు ఎంతో గర్వంగా ఉందని కరస్పాండెంట్ ఎంఎం శశి అన్నారు.

**పాత్రికేయుల సమక్షంలో డైరీ ఆవిష్కరణ ఎంతో ఆనందం : ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మిన్నుబాయ్**

ఖ్రప్రతి సంవత్సరం పాత్రికేయులకు గుర్తించి పాత్రికేయుల సమక్షంలో డైరీ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం, పాత్రికేయులపై వారికి ఉన్న గౌరవం వారి హుందా తనానికి గర్వించేలా చేస్తుందని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మిన్నుభాయ్ అన్నారు. ఆంగ్ల విద్యారంగంలో మహాదేవపూర్ పేరును రాష్ట్ర స్థాయి వరకు తీసుక వెళ్లడం ఎంతో గర్వకారణం అని, విద్యార్థులకు విద్యలో నైపుణ్యాన్ని అందించడమే కాకుండా వందల సంఖ్యలో ఇంజినీర్, డాక్టర్, లాయర్ మరియూ బహుళ జాతి సంస్థల్లో ఉన్నత స్థానాల ఉద్యోగాలు దక్కించుకునే విద్యను అందించి, గ్రామీణ ప్రాంతాల పిల్లలకు అలాగే వారి కుటుంబాల్లో ఆనందం సంపాదించుకునేలా నైపుణ్యాన్ని అందించిన గుడ్ మార్నింగ్ పాఠశాల, పాత్రికేయులకు ప్రతి సంవత్సరం నూతన సంవత్సరానికి ప్రారంభానికి ముందే గుర్తించి డైరీలను అందించి శుభాకాంక్షలు తెలుపడం పాఠశాల యాజమాన్యంపై ప్రెస్ క్లబ్ పాత్రికేయులు ఎంతో గర్వంగా భావిస్తున్నారని మిన్ను భాయ్ అన్నారు. అలాగే గుడ్ మార్నింగ్ పాఠశాల విద్యరంగంలో మరింత రాణించాలని ఆకాంక్షిస్తూ పాఠశాల కరస్పాండెంట్ శశి తో పాటు, ఉపాధ్యాయులకు ప్రెస్ క్లబ్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శశి తో పాటు వారి పుత్రుడు కన్నయ్య, సిబ్బంది ఎండి ముజ్జు, పాత్రికేయులు అయిత రాజిరెడ్డి, దుర్గయ్య, ఎస్టి షఫీ, అనిల్, భాస్కర్, బాపు, ఎండి అజ్జు, తులసి నగేష్, సుశాంత్ మరియూ ఎస్ కె మున్ను లు పాల్గొనడం జరిగింది.

# వలిగొండ కాటేపల్లి రోడ్డును ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్ వలిగొండ::** యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో వలిగొండ నుండి కాటేపల్లి వరకు నూతనంగా 49.5 కోట్లతో నిర్మించిన రహదారిని రాష్ట్ర రోడ్లు,భవనాలు %ఽ% సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భువనగిరి చిట్యాల రోడ్డుకు త్వరలో టెండర్లు పిలవడం జరుగుతుందని,సంగెం బ్రిడ్జికి 50 కోట్లు కేటాయించడం జరిగిందని,వలిగొండ నుండి చాడ వరకు 50 కోట్లతో నూతన రోడ్డు నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుందని అన్నారు.ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం,గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న మౌలిక వసతుల అభివృద్ధికి ఈ రహదారి మరింత బలంచేకూర్చనుంది అని,నాణ్యమైన రహదారులు సమగ్ర అభివృద్ధి అనే దిశగా తెలంగాణ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది అని అన్నారు. సంకిశాల వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రజల శ్రేయస్సు రాష్ట్ర అభివృద్ధి కోసం దేవుడిని ప్రార్థిస్తూ రాష్ట్ర ప్రజలకు సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన



సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొని నూతన సర్పంచులను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ఎన్నారై పైళ్ళ మల్లారెడ్డి,మార్కెట్ చైర్మన్ భీమ్లా భూక్య నాయక్,డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి,వలిగొండ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి, కుంభం విద్యాసాగర్ రెడ్డి,మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు, మాజీ ఎంపిటిసిలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి,పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య,సర్పంచులు, ఉపసర్పంచ్లు వార్డు మెంబర్లు,గ్రామ శాఖ అధ్యక్షులు,ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కొత్తపేట డివిజన్ భారతీయ జనతా పార్టీ యువ మోర్చ అధ్యక్షులుగా కొమ్ము శివ నియామకం

**ఎల్బీనగర్ డిసెంబర్ 28,(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** కొత్తపేట డివిజన్ భారతీయ జనతా పార్టీ యువ మోర్చ అధ్యక్షునిగా కొమ్ము శివ ని నియమిస్తూ నియామక పత్రాన్ని డివిజన్ అధ్యక్షులు మంచి రాజేష్ కుమార్,ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి మేడ్చల్ జిల్లా రూరల్ ఇన్చార్జి సామ రంగారెడ్డి మరియు స్థానిక కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ గార్ల చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తూ, పార్టీ సిద్ధాంతాలు మరియు సేవా భావనను ప్రజల్లోకి తీసుకెళ్తూ, భారతీయ జనతా యువమోర్చా ద్వారా యువతను సంఘటితం చేస్తూ డివిజన్ అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి మీరు కీలక పాత్ర పోషిస్తారని ఆశిస్తున్నాం అని మీ నాయకత్వంలో బీజేవైఎం కొత్తపేట డివిజన్ లో మరింత శక్తివంతంగా ముందుకు సాగాలని కోరుకుంటున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట్ డివిజన్ బిజెపి నాయకులు, జిల్లా నాయకులు, మహిళా సోదరీమణులు, కార్యకర్తలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శంకర్ పల్లి మండలం సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా పర్వేద గ్రామ సర్పంచ్ సురేందర్ గౌడ్ ఏక గ్రీవం

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్ పల్లి మండలం సర్పంచుల సంఘం అధ్యక్షుడు గా పర్వేద సర్పంచ్ సురేందర్ గౌడ్ నీ శంకర్పల్లి సర్పంచులు అందరు కలిసి ఏక గ్రీవం గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నాపై విశ్వాసం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులకు కృతజ్ఞతలు శంకర్పల్లి మండలంలోని ప్రతి గ్రామం సమగ్ర అభివృద్ధి సాధించేలా సర్పంచ్ల అందరిని కలుపుకొని ముందుకు సాగుతానని గ్రామాల మధ్య సమన్వయం పెంచి స్థానిక సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో సర్పంచుల సంఘం కీలకపాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. మండలంలోని గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ముఖ్యంగా త్రాగునీరు రహదారులు పారిశుధ్యం విద్యుత్ సరఫరా పాఠశాలలో ఆరోగ్య సదుపాయాలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని వెల్లడించారు గ్రామపంచాయతీలకు సంబంధించిన నిధుల కేటాయింపుల అభివృద్ధి పనులు అమలులో ఎదురయ్యే సమస్యలను సమిష్టిగా పరిష్కరించేందుకు సర్పంచ్ల అందరితో కలిసి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా సర్పంచ్లందరూ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉంది అని అన్నారు గ్రామాభివృద్ధి లక్ష్యంగా రాజకీయాలకు అతీతంగా సర్పంచుల సంఘాన్ని బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు సర్పంచులు వార్డు మెంబర్లు గ్రామస్థాయి నాయకులు పాల్గొని సురేందర్ గౌడ్కు అభినందనలు తెలిపారు ఆయన నాయకత్వంలో శంకర్పల్లి మండలంలోని గ్రామాల అభివృద్ధికి కొత్త ఊపు వస్తుందని ఆశాభావాన్ని సభ్యులు వ్యక్తం చేశారు.

